


# నవభూమి
# వరంగల్
అనుబంధం

11 మార్చి ,2025 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## అర్హులందరికీ
# ఇందిరమ్మ ఇళ్లు

- కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు
- 15 ఏళ్ల నుంచి పెండింగ్లోనే మామునూరు ఏర్పోర్ట్
- సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్
- ఢిల్లీలో మీడియాతో వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య





**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 10** కాంగ్రెస్పార్టీ మాటలప్రభుత్వం కాదనీ చేతల ప్రభుత్వమనీ వరంగల్ఎంపి డాక్టర్ కడియం కావ్య కొనియాడారు. ఈసంధర్భంగా వరంగల్ ఎంపి మాట్లాడుతూ,గత 15 ఏళ్ల నుండి పెండింగ్లో ఉన్న మమునూరు ఎయిర్పోర్ట్ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోసాధించిచూపించారన్నారు మామునూరు ఎయిర్పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూసేకరణకు 205కోట్లు విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసిందన్నారు. ఎయిర్పోర్టు కట్టడానికి సంబంధించిన డిజైన్లతో కూడిన డీపీఆర్ సిద్ధం చేయాలని ఎయిర్పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసిందన్నారు. మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్చలు జరిపి ఇటీవల నో అబ్జక్షన్ లెటర్ తీసుకొచ్చారన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పారిశ్రామిక అభివృద్ధికి మమునూరు ఎయిర్పోర్ట్ ఎంతగానో ఉపయోగపడ నుందని తెలిపారు. ఈరెండు మూడేళ్లలో వరంగల్ ప్రజలకు ఏర్పోర్ట్ అందుబాటులోకి వస్తుందని ఎంపీ తెలిపారు. మాటల్లోనే చెప్పడం కాదనీ, చేతల్లో చేసి చూపించిన రాష్ట్ర గౌరవ సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కలకు ఈసందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య కృతజ్ఞతలను తెలియజేస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే ఎస్సి వర్గీకరణ కు సానుకూలంగా నిర్ణయం తీసుకున్న మొదటి సీఎం రేవంత్ రెడ్డి అని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కొనియాడారు. కులగణన చేయడానికి ఎవరు సహసించలేదని,అలాంటి సాహసోపేతమైన అంశాన్ని గౌరవ సీఎం రేవంత్ రెడ్డి పూర్తి చేశారనీ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాట ప్రకారం అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందను స్పష్టంచేశారు. మొదటి దశలో నియోజక వర్గానికి3,500 ఇందిరమ్మ ఇండ్లను అందు బాటులో తీసుకొచ్చి అందిస్తున్న ఘనత సీఎందీనని అన్నారు. కాజీపేటడివిజన్ సహా రైల్వే పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరగా అందుకు గాను కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. పేద పిల్లల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలుఅన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్లను మంజూరు చేసిందని,దాదాపు 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో స్కూల్కు 200 కోట్లచొప్పు పరిపాలన అనుమతులను మంజూరు చేసిందన్నారు. ఫేజ్ 1లోని పార్లమెంట్ పరిధిలో నాలుగు నుండి ఐదు పాఠశాలలు మంజూరు రావడం జరిగిందని తెలిపారు.

## ఎల్ఆర్ఎస్పై ప్రజలకు అవగాహన కల్పించాలి



2

## చివరి ఆయకట్టు వరకు
# సాగు నీరు అందించాలి

- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
- రాష్ట్ర మంత్రులు,ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 10** చివరి ఆయకట్టు వరకు సాగు నీరును అందించి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాచూడాలని తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులు జిల్లా కలెక్టర్లను సోమవారం ఆదేశించారు. ఈసంధర్భంగా సాగు నీటి నిర్వహణ, సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలు జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. హైదరాబాదు సచివాలయం నుంచి సాగు నీటి నిర్వహణ, సరఫరాపై నీటిపారుదలశాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ పీ.గోపి,సంబంధిత ఉన్నత ఆధికారులతో కలిసి అన్నిజిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్యమాధ్యమం) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు(స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ (రెవెన్యూ)రోహిత్సింగ్,డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈదృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నీటిపారుదల శాఖమంత్రి మాట్లాడుతూ,.నీటి పారుదలు వ్యవసాయ,విద్యుత్ అధికారులు సమన్వయంతో పని చేయాలనిసూచించారు. పంటలకు సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖమంత్రి మాట్లాడుతూ,దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధికంగా వరి సాగవుతోందని, ఎగువ భాగాన రైతులు ఎక్కువ మోటార్లు పెడుతున్నారన్నారు. చివరి ఆయకట్టువరకు కూడా సాగు నీరు అందించాలని,సాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు. ఎక్కడా పంటలు ఎండి పోకుండా తగిన జాగ్రత్త చర్యలుచేపట్టాలనిసూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో డీఏఓ రామారావు నాయక్, మిషన్ భగీరథ (ఇంట్రా) ఈఈ శ్రీకాంత్, నీటిపారుదల శాఖ ఈఈ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## షెడ్యూల్ ప్రాంతంలో పెసా గ్రామసభల ద్వారానే వీడీసీలు ఇవ్వాలి

2

## మహనీయుల వర్ధంతి జయంతుల నిర్వహణ కాదు... వారి ఆశయ సాధనకు కృషి చేయాలి : టిపిటిఎఫ్



**మహబూబాబాద్ టౌన్ మార్చ్ 10, నవభూమి:** సామూహిక విప్లవ కారిణి సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్‌లోని టి.పి.టి.ఎఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఉదయం 8 గంటలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే జీవితమంతా అణగారిన వర్గాలకు విద్యనందించడానికే అంకితమైందని, ఆమె అనుసరించిన మార్గం ఉపాధ్యాయులందరికీ ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. వితంతు మహిళల పునర్వివాహాలకు మార్గం చూపించిన ఆమె, తన జీవితాంతం నిస్వార్థంగా సమాజ సేవలో నిమగ్నమై చివరకు ప్లేగు వ్యాధి బారిన పడి మరణించారని గుర్తుచేశారు. మహనీయుల వర్ధంతి, జయంతుల నిర్వహణ మాత్రమే కాకుండా, వారు చూపిన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని" ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, కార్యదర్శి రాచకొండ ఉపేందర్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి లింగా రెడ్డి, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, సీరోల్ మండల ప్రధాన కార్యదర్శి సజ్జనపు విద్యాసాగర్, గంధసిరి మురళి, మోహన్, జిలకర శ్రీనివాస్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య

**పాలకుర్తి నవభూమి మార్చి 10** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో..మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య స్పందించి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా...మృతుడు గాయాల సోమయ్య కుటుంబానికి..మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీకి చెందిన గాయల సోమయ్య అనారోగ్యంతో ఈ నెల 1వ తేదీన మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య సోమవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారుడు మధు, కోడలు రాజేశ్వరి, కూతుళ్ళు అల్లుండ్లు ఎర్ర యాకయ్య , యాకమ్మ ,మచ్చ నాగయ్య, మంజుల, గుగ్గిళ్ళ ఆనంద్, కవిత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, గూడూరు లెనిన్, ఎండీ సలీం, పన్నీరు వెంకన్న, ఎం ఎస్, జీడి సోమయ్య, కొంగరి రాములు, సలేంద్ర సంపత్ యాదవ్, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక రాంచందర్, గాయల ఎల్లయ్య, రెహమాన్, ఎడవెల్లి ఐలయ్య, గడపురం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి

◆ అధికారులు ప్రతి రోజూ సమయపాలన తప్పనిసరిగా పాటించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి మార్చ్ 10** ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్కుమార్(రెవెన్యూ) రోహిత్ సింగ్లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఎల్ఆర్ఎస్పైమండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి, మార్చ్ 31వరకే రాయితీ వర్తిస్తుందని, ప్రతి దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి రాయితీని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి నివారణకు నీటి వనరులపై క్షుణ్ణంగా సమీక్షించి, నీటి వనరుల మరమ్మతులు పూర్తిచేయాలని, అలాగే తాగునీటి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని తెలిపారు. 12మండలాల్లోని ఎంపిక చేసిన మోడల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని, వీటి నిర్మాణంపై మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఐడీఓసీ పరిసరాలను,అన్నిశాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జలుబు దగ్గు జ్వరం వంటివి విజృంభించకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని, ఫ్లోర్ వారీగా కమిటీలను నియమించామన్నారు. అందుకు అనుగుణంగా శుభ్రతా చర్యలు చేపట్టాలని, జిల్లా, మండల స్థాయి కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా అన్ని శాఖల కార్యాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ఖచ్చితంగా వేయాలని, ప్రతి రోజూ సమయపాలన పాటించాలన్నారు. ఎవరైనా ఈనియమాలను అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈసమీక్ష సమావేశంలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ ఆర్డీఓ గోపీరాం, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ పాపయ్య, డీపీవో స్వరూప, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంతంలో పెసా

# గ్రామసభల ద్వారానే వీడీసీలు ఇవ్వాలి

◆ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ డిమాండ్

**మంగపేట, మార్చి 10(నవభూమి):** ములుగు జిల్లా షెడ్యూల్ ప్రాంతంలోని మంగపేట మండలంలోని ఉన్న 25 గ్రామపంచాయతీ లో వివిధ అభివృద్ధి పనులు చేయుటకు పెసా గ్రామసభ ద్వారా స్థానిక ఆదివాసులకు వీడీసీలు ఇవ్వాలని మంగపేట ఎంపీడీవో బద్రు నాయక్ ను కలిసి వివరించిన ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చేయు విన్నపం షెడ్యూల్ ఏరియాలో ఏ అభివృద్ధి పనులైన పెసా చట్టం నిబంధనల ప్రకారం 1996 జీవో ఎంఎస్ నెం66 జీవో ఎంఎస్ నెం109 విటిడిఏ ద్వారా స్థానిక ఆదివాసుల కు వీడీసీలు ఇవ్వాలి మరియు గిరిజనేతరులకు ఎలాంటి వీడీసీలు ఇవ్వరాదు తమతోని మనవి చేయునది షెడ్యూల్ ప్రాంతం ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25 గ్రామ పంచాయతీలో ఉన్న స్థానిక ఆదివాసులకే పెసా చట్టం నిబంధనల ప్రకారం 1996 జీవో ఎంఎస్ నెం66 జీవో ఎంఎస్ నెం109 అమలు చేసి విటిడిఏ,పెసా గ్రామసభల ద్వారా స్థానిక ఆదివాసులకు జీవన ఉపాధి కల్పించి వీడీసీలు ద్వారా పనులు ఇవ్వాలని



ఎంపీడీవో బద్రు నాయక్ ను కోరిన ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, సలహాదారుడు తోలేం నరసింహారావు, అన్నె బోయిన సమ్మయ్య,అలేం నరసింహారావు, కొమరం రవి, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, పునెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ నాయకుల

# వినతిపత్రం

**పాలకుర్తి నవభూమి మార్చి 10** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లేకుండానే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలు పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంపై సోమవారం గ్రీవెన్స్ సెల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు, పాలకుర్తి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నేతలు రాజకీయ సమావేశాన్ని నిర్వహించారని,అలాగే పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేయడం పూర్తిగా చట్ట విరుద్ధమైన చర్యని, నిబంధనలకు విరుద్ధమే కాకుండా పరిపాలనా వ్యవస్థ పారదర్శకతను దెబ్బతీసే విధంగా ఉందని,కావున వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.



## ప్రవీణ్ వివాహ రిసెప్షన్‌లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాపాక

### కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ

### పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరాగని కుమారస్వామి గౌడ్



**పాలకుర్తి నవభూమి మార్చి 10** మహబూబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ వివాహ రిసెప్షన్ వేడుకల్లో, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ సోమవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాస్ హరీష్ గౌడ్, మాజీ జడ్పీ కో–ఆప్షన్ మెంబెర్ ఎండీ మదార్,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్,బీసి సెల్ మండల అధ్యక్షులు బైకానీ ఐలేష్ యాదవ్,మండల నాయకులు నల్లమస రమేష్, వీర ఆంజనేయులు, బైకాని శ్రీను తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మంగపేట, మార్చి 10(నవభూమి):**మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన గడ్డం సంతోష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా గ్రామ యువత బుచ్చంపేట గ్రామ వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయగా వెంటనే స్పందించి దాతల ద్వారా వచ్చిన నగదు 22,000/- రూపాయలను సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన కూతురు అవని పేరుపై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్ ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దెల లక్ష్మయ్య, ఉగ్గుమల్ల గణేష్, మండల రమేష్, పిట్టల బాలక్రిష్ణ, ఈసంపెల్లి సురేందర్ బూర్గుల శంకర్, నక్క యాకయ్య, నాగుల సతీష్, పిట్టల సతీష్, బొడ్డు వీరన్న, పన్నాల నాగరాజు, నాగెల్లి పరశురామ్, పల్లె విక్రమ్ పొన్నెబోయిన నగేష్,ఈసంపెల్లి సురేందర్గ్రామ పెద్దలు పాలోన్నారు.

## రాయపర్తి మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన - ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి మార్చి 10 (నవభూమి):**.రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పర్వతగిరి నందు తన స్వగృహంలో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో రాయపర్తి గ్రామ ఇంచార్జి.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాయపర్తి గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### బాబు పారా మెడికల్ కాలేజ్ యాజమాన్యంపై

# చర్యలు తీసుకోవాలి

- ◆ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా ఏవోకు వినతిపత్రం అందజేత
- ◆ డివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

**కాటారం,మార్చి 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న బాబు పారా మెడికల్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సోమవారం రోజున ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ కాటారం మండల కేంద్రంలో స్థానికంగా ప్రైవేటు బాబు పారా మెడికల్ కాలేజ్ నిబంధనలకు విరుద్ధంగా ధనార్జన ధ్యేయంగా పేద విద్యార్థులను మోసం చేస్తూ పక్కా భవనం లేకున్నా కాలేజీ నడవకుండా నడుస్తున్నట్టు అబూత కల్పనలను సృష్టించి అడ్మిషన్లు తీసుకుంటూ పేద విద్యార్థుల పేరిట ఫీజులు స్కాలర్షిప్లు వసూలు చేస్తున్నారని, కన్స్ట్రక్షన్ బిల్డింగ్ లో కాలేజీ బోర్డు ఏర్పాటు చేసి కనీస మౌలిక వస్తువులు లేకున్నా ఫ్యాకల్టీ, ల్యాబ్ ,లైబ్రరీ ,సరైన వైద్య విద్య కు కావలసిన పరికరాలు, ఇవన్నీ లేకుండా ప్రభుత్వ నిబంధనలకువిరుద్ధంగా నిర్వహణ జరుగుతున్న బాహ్య ప్రపంచానికి చూపిస్తున్న బాబు పారా మెడికల్ కాలేజీ పై సమగ్ర విచారణ జరిపి తక్షణమే కాలేజీ గుర్తింపును రద్దు చేసి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపాడు.అభూత కల్పనలు సృష్టించి పేద బడుగు బలహీన



వర్గాల విద్యార్థులను మోసం చేస్తున్న యాజమాన్యం పై క్రిమినల్ చర్య లు తీసుకొని పేద విద్యార్థులకు న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేయాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బుర్రస్వాతి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం పైప్ లైన్ భూసేకరణపై గ్రామసభ

**కాటారం,మార్చి 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం గారెపల్లి గ్రామంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు రిజర్వాయర్ నుండి గ్రామాల్లోకి వెళ్లే పైప్ లైన్ భూసేకరణ కొరకు సోమవారం రోజున అధికారులు రైతు వేదికలో గ్రామసభ నిర్వహించారు.కాటారం సబ్ కలెక్టర్,భూ సేకరణ విభాగం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్,ఇరిగేషన్ అధికారులు,సర్వే సిబ్బంది,రెవిన్యూ అధికారులు సంయుక్తంగా గ్రామ సభలు నిర్వహించారు.గ్రామ సభలో పైప్ లైన్ ద్వారా భూమి కోల్పోతున్న బాధితుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్,భూపాలపల్లి జిల్లా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్,ఎస్డిసి కార్యాలయ సిబ్బంది,నాయబ్ తహశీల్దార్,ఇరిగేషన్ ఏఈఈ, సిబ్బంది, కాటారం తహసీల్దార్ నాగరాజు, గిర్దావార్,సీనియర్ అసిస్టెంట్,రెవిన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహాముత్తారం మార్చి10 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్సింగ్ నాయక్ ,రూబీ నాయక్, తాటిపల్లి రాజబాబులు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలను విన్నవించారు. నిమ్మగూడెం గ్రామంలో సీసీ రోడ్లు మంజూరు చేయాలని, మహాముత్తారం మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, దౌతుపల్లి గ్రామంలో సైడ్ కాలువలు నిర్మించాలని, మహాముత్తారం మండల కేంద్రంలోని నేతకాని వాడలో బోర్వెల్ త్రీ ఫ్లేస్ లైన్ సాంక్షన్ చేయాలని, మహబూబ్ పల్లి పోలారం గ్రామాల మధ్య చెరువు కట్టపై నూతన రోడ్డు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు గారికి తెలియజేశారు. సమస్యలను ఆలకించిన మంత్రిగారు సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు తెలియజేసినట్లు నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్సింగ్ నాయక్, జిల్లా గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఆలోత్ రూబీన్ నాయక్, రాష్ట్ర నేతకాని యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబు లు పాల్గొన్నారు.



# మహబూబాబాద్‌లో మహిళల కోసం ప్రత్యేక జాబ్ మేళా



**మహబూబాబాద్ టౌన్, మార్చి 10,నవభూమి:** మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో మార్చి 12న మహిళల కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.రజిత ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని వై.ఎస్.కే. ఇన్ఫో టెక్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఖాళీలను భర్తీ చేయడం కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారు.ఈ అవకాశాన్ని 18 నుంచి 28 సంవత్సరాల వయస్సు కలిగి 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ (పాస్/ఫెయిల్) అర్హతలు కలిగిన నిరుద్యోగ మహిళలు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల మహిళలు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్‌తో కలిసి మార్చి 12న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జిల్లా ఉపాధి కార్యాలయం, రెండవ అంతస్తు, రూమ్ నెం.25, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కురవి రోడ్, మహబూబాబాద్‌లో జరగనున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఆమె సూచించారు.మరిన్ని వివరాలకు 7093514418 నంబరులో సంప్రదించి సమాచారం పొందవచ్చని తెలిపారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్తుల చేయూత



**పాలకుర్తి నవభూమి మార్చి 10** జిల్లాలోని పాలకుర్తి మండలం హాట్య తండా గ్రామం దాసుగూడెం తండాలో కున్సోతు స్వామి నాయక్ శుక్రవారం మృతి చెందగా,గ్రామ పెద్ద మనుష్యులు,యువకులు అందరూ కలిసి బాధిత కుటుంబానికి 2 క్వింటల్లా 25 కిలోల బియ్యం,ఆర్థిక సహాయంగా 41,131 రూపాయలు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కున్సోతు శ్రీరామ్,కున్సోతు అనిల్,కున్సోతు ప్రమిల్, కున్సోతు రాజ్ కుమార్, కున్సోతు కుమార్, కున్సోతు చందులాల్,డాక్టర్ చిరంజీవి గౌడ్,నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసిన గూడూరు ప్రేమలత దేవి

## లయన్స్ క్లబ్ అబాధ్ అధ్యక్షులు లయన్ డా. పి.నాగేశ్వర్ రావు




**జనగామ నవభూమి ప్రతినిది మార్చ్ 10:** మరణానంతరం నేత్రదానం చేసి ఇరువురు అందులకు చూపు ప్రసాదించిన గూడూరు ప్రేమలత దేవి ధన్యజీవి అని లయన్స్ క్లబ్ ఆబాద్ అధ్యక్షుడు లయన్ డా.పి.నాగేశ్వర్ రావుఅన్నారు. పట్టణానికి చెందిన దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు గూడూరు విద్యా సాగర్ రావు సతీమణి ప్రేమలత ఇటీవల మరణించారు.ఈసందర్భంగా ఆబాద్ క్లబ్ సభ్యుల ప్రోత్సాహంతో, కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రదానం చేసి ఇరువురికి చూపు కల్పించడంలో సహకరించిన ప్రేమలతదేవి కుమారులు మురళీమోహన్, మదన్మోహన్,విష్ణుమోహన్లను అభినందిస్తూ రామయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్ వారు ఇచ్చిన ధృవ పత్రాలను డా. నాగేశ్వర్ రావు సోమవారము కుటుంబ సభ్యులకు అంద జేశారు.ఈనెల12న జరిగే సంస్మరణ సభలో బంధుమిత్రులు పాల్గొని మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రేమలత దేవి కుమారులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులపై

# అలసత్వం తగదు




**జనగామ నవభూమి ప్రతినిధి మార్చి 10** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)పింకేష్కుమార్(రెవెన్యూ) రోహిత్ సింగ్లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి 73అర్జీల ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్లో లేకుండా త్వరిత గతిన పరిష్కరించి పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగావచ్చినదరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించ రాదని, పెండింగ్లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారంచేపట్టాలనిఆదేశించారు.అడవి కేశవాపూర్ గ్రామం, జనగామ మండలానికి చెందిన ఎం. సోమయ్య, రెవెన్యూ శాఖకు సంబంధించిన నాలుగు ఎకరాల భూమి ధరణి కారణంగా వేరే వారి పేరు మీద నమోదు అయిందని, కావున తన పేరు మీదకు నమోదు చేయుట కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.దేవరుప్పుల గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన గోలి సోమ రెడ్డి, తన వారసత్వ భూమి సర్వే నంబర్ 525/%దీ%, 530, 531, 526, 527ల పట్టామార్పిడి కొరకు దరఖాస్తుచేసియున్నారు. యశ్వంతాపురం గ్రామం, జనగామ మండలానికి చెందిన శెట్టి కార్తీక్, తన సర్వే నంబర్201భూమిలోని సమీప రైతు ఆక్రమించుకోగా అట్టి భూమిని ఇప్పించగలరని అర్జీ ద్వారా కోరారు. జనగామకు చెందిన కొన్యాల లక్ష్మా రెడ్డి, పది గుంటల భూమికి సంబంధించిన ధరణి పోర్టల్లో గల టీఎం15 మాడ్యూల్లోని దరఖాస్తు నంబర్లను నిలిపి వేయుటకోసంవినతిపత్రంసమర్పించనైనది.వంగాలపల్లి గ్రామం, చిల్పూర్ మండలానికి చెందిన అరూరి.స్వామి,సర్వే నంబర్ 143 / 110లో గల భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తును సమర్పించినారు.ఈప్రజావాణిలో జనగామ, ఘనపూర్(స్టేషన్)స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ ఆర్డీవో గోపీరాం, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా మూడో మహాసభలను

# విజయవంతం చేయండి

- తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకుడు దారకొండ శంకర్
- భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామంలో మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ



**భూపాలపల్లి,మార్చి 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్ గ్రామంలో సోమవారం రోజున తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకుడు దారకొండ శంకర్ మాట్లాడుతూ మార్చి 16 న ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు భూపాలపల్లిలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతల రాజన్న భవన్ లో మూడవ మహాసభలు జరుగుతాయని తెలిపారు.ఎన్నో పోరాటాల ఫలితంగా కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ప్రజల ఆశలు అడి ఆశలైన వేళ మలి దశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజా స్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసంతెలంగాణ సమాజం ఏడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేసిందని,ఇప్పటికి చేస్తూనే ఉందనీ అన్నారు.ఆవిర్భావ నుండి తెలంగాణ ప్రజా ఫ్రంట్ దోపిడి పీడన లేని ప్రజాస్వామిక తెలంగాణపై మహనీయుల ఆశయ సాధనకై ప్రజల పక్షాన పోరాడుతుంది ఎన్నో పోరాటాల తో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు ఆకాంక్షలు లేవి నెరవేరలేదు రాష్ట్రంలో ఎన్నో జెండాలు మారిన ఎవరు అధికారంలోకి వచ్చిన తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని బడ బూర్జువా దదారులకు తాకట్టు పెట్టి తమ గడుపు తున్నారు.ప్రశ్నించే గొంతు లపై కొత్త కొత్త చట్టాలు ప్రయోగిస్తూ ప్రశ్నించే గొంతులను లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ పరిస్థితుల్లో విడత ప్రజలంతా ఏకమై అన్ని రకాల దోపిడి పీడన అణిచివేత అక్రమాలు అన్యాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక తెలంగాణకై ఉద్యమించాలి కుల మత లింగ వివక్షల వ్యత్యాసాలు లేని సమ సమాజ స్థాపన కోసం ఉద్యమించడం ద్వారానే తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెర వేరుతాయి ఈ దశలో అడుగులు వేద్దాం అందరం సమాన అవకాశాలతో జీవించే సమాజం కోసం పోరాడుదాం నూతన సమాజాన్నినిర్మించుకుందాం ఈ సందర్భంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడో మహాసభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సభకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు కార్మికులు కర్షకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు రౌతు లక్ష్మి, బొమ్మిడి శంకరి,గంజి భద్రమ్మ,భామల్లపల్లి రమేష్,ఒంటెడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సేవా భావం ఉంటే ప్రజాదరణ లభిస్తుంది

### డా.లవకుమార్ రెడ్డి

**జనగామ మార్చి 10 నవభూమి జిల్లా ప్రతినిధి:** వృత్తి లోగాని ప్రవృత్తి లో గాని సేవా భావంతో పని చేస్తే ప్రజాదరణ తప్పక లభిస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు.సోమవారము ఉదయం జనగామ బస్టాండ్ చిన్నగేట్ సమీపంలో డా. రంజిత్ కుమార్, డా. విజ్ఞశ్రీ దంపతులు నెలకొల్పిన రంజిత్ న్యూరో కేర్ సెంటర్ నవ్య స్కిన్ క్లినిక్లను లవకుమార్ రెడ్డి ప్రారంభించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను ఐఎంఏ నాయకులు డా.సి.హెచ్.రాజమౌళి, డా.పి. సుగునాకర్ రాజు, డా.జి.గోపాల్రెడ్డి,డా.ఎల్. లక్ష్మీనారాయణ నాయక్, డా జే.బాలాజీ, డా.విజయలక్ష్మి, లయన్స్ నాయకులు కన్న పరశురాములు,సి హెచ్.రవీందర్ రెడ్డిలు ప్రారంభించారు.జనగామ ప్రాంతంలో నరాల (న్యూరో) వైద్య నిపుణుడుగా ప్రాచుర్యం పొందిన డా.రంజిత్ స్వయంగా స్థాపించిన రంజిత్ న్యూరో కేర్ సెంటర్ విశేషప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నపలువురు ప్రముఖులు డా.దంపతు లను అభినందించారు.

## రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 10** రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్సింగ్ సోమవారం సదర్శించారు. ఈసందర్బంగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు రికార్డ్ గదులను పరిశీలించినారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల సమాచారం స్టేషన్ విధులు నిర్వహిస్తున్న అధికారులను, సిబ్బంది వివరాలను సీపీ అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ మొక్కల పెంపకంపై సీపీ అధికారులను అభినందించారు. సీపీ వెంట డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ భీం శర్మ, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ లు ఉన్నారు.





## కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**పాలకుర్తి నవభూమి మార్చి 10** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో..సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ..సామాజిక న్యాయం, మహిళ హక్కుల సాధనకై జీవితాన్ని అంకితం చేసిన మహ త్యాగ మూర్తి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



### సమాజాభివృద్ధిలో

# మహిళల పాత్ర ఎంతో కీలకం

- ◆ మహిళలు సమానత్వంతో పాటు ఐక్యత కలిగి ఉండాలి
- ◆ వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళల గణనీయాభివృద్ధి
- ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్









**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్10** సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సోమవారం, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా శిశు ,దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి అదనపు కలెక్టర్లు(స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్ (రెవెన్యూ) రోహిత్ సింగ్లతో కలిసి ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,.ముందుగా మహిళామణు లందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 80 శాతం వరకు మహిళలే జిల్లాఅభివృద్ధికి తోడ్పాటు నందిస్తున్నారన్నారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషి ఎంతో ఉందనీ, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్ళాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదన్నారు. వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలన్నారు, ప్రతి ఆడపిల్లను తల్లి తండ్రులు ఖచ్చితంగా చదివించాలని,వారికి అండగా నిలవాలన్నారు,అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలని తెలిపారు.మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అలాగే ఆర్బీఎస్కేల ద్వారా చేపట్టిన స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కళ్లజోళ్లను అందించారు.అనంతరం కేక్ కట్ చేశారు.అలాగేఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు.అదే విధంగా వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్య క్రమంలో జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్ర షా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, డీఆర్డిఏ వసంత, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, టీజీవోస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ ఖాజా షరీఫ్, సీడీపీవో రమాదేవి, మహిళాసాధికారత కేంద్రం జిల్లాకోఆర్డినేటర్ హెచ్.శారద, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు బాసటగా

# పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

### ◆ బియ్యం ,నూనెల పంపిణీ

**రాయపర్తి మార్చి 10(నవభూమి):** రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిదేని నారాయణ భార్య దేవకమ్మ గారులి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, %ా==% ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లిపూస మధు ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి స్థానిక తాజా మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, పార్టీ ముఖ్య నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, కొమ్ము రాజు, ఎల్లస్వామి, కోలా సంపత్, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

